# పేరుపల్లి ZPHS హై స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**సింగరేణి ప్రతినిధి,సెప్టెంబర్ 03 (వార్త సంధ్య )**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని పేరుపల్లి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి కృష్ణాష్టమి విశిష్టతను తెలియజేస్తూ పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలకృష్ణుడి వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు వారిలో సృజనాత్మకతను వెలికితీస్తాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నువ్వుల రామకృష్ణ , మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల సందడి, కృష్ణుడి వేషధారణలతో పాఠశాల ప్రాంగణం కళకళలాడింది.

# 22ఏ భూముల తొలగింపునకు డిమాండ్:

**-సెప్టెంబర్ 5, 6న ఇందిరాపార్క్ వద్ద బీజేపీ దీక్షలు**



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**
రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల జాబితా వల్ల పేద, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 5, 6 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా దీక్షలు చేపట్టనున్నట్లు ఆ పార్టీ నేతలు ప్రకటించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. "ధరణి మారినా ప్రభుత్వ ధోరణి మారలేదు. భూభారతి పేరుతో ప్రజలకు భూహారతి పడుతున్నారు" అని మండిపడ్డారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని అనేక కాలనీలు, బస్తీల ప్రజల భూములు, ఇళ్లను 22ఏ జాబితాలో చేర్చడం వల్ల వారు ఆస్తులను అమ్ముకోలేక, బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, 22ఏ నిబంధనను పూర్తిగా రద్దు చేయాలని తాము కోరడం లేదని, దశాబ్దాలుగా పేదలు అనుభవిస్తున్న భూములను మాత్రమే ఈ జాబితా నుంచి తొలగించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల తప్పిదాల వల్ల ప్రజలు నష్టపోతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దీక్షకు కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బాధిత ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. బాధితులకు హక్కులు దక్కే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

**తెలంగాణ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి అధికారుల ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ఇందిర వనమహోత్సవం, ఓటు హక్కు సమగ్ర సవరణ, గంజాయి,డ్రగ్స్ నియంత్రణ తదితర అంశాలపై**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 3. :**
తెలంగాణ సాంస్కృతిక సారధి, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ సాంస్కృతిక సారథి, టీమ్ -1 కళాబృందంచే ఆట,పాట, మాటల ద్వారా గ్రామ ప్రజలకుఅవగాహన కల్పించడం జరిగింది.
గ్రామం:- నానాజ్ పూర్
మండలం:- శంషాబాద్
జిల్లా:- రంగా రెడ్డి
హాజరైన సభ్యులు:-
1) అనిల్ 2) బాబాజీ షేక్ 3) నిఖిలేశ్వర్ 4) శ్రీనివాస రాజు 5) బంధం రాజు
6) లింగ శ్రీనివాస్ 7) సునీత 8) జ్యోత్స్న 9) మరియమ్మ 10) దీక్షిత
11) సంధ్య 12) కరుణ 13) స్వప్న 14) అపూర్వ

# శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్. 3. :**
శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని సీఎం అన్నారు. శ్రీకృష్ణుడి తత్వాన్ని అర్థం చేసుకుని, ఆయన బోధనలను ఆచరిస్తే జీవితంలో ప్రతి పనిలో విజయాన్ని సాధించవచ్చని అన్నారు. శ్రీకృష్ణుడి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు.

# గద్దర్ నాటకం పుస్తక ఆవిష్కరణ

**సభా కార్యక్రమం రవీంద్రభారత్ మినీ ఆడిటోరియంలో జరిగింది**





**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్. 3.**
సభలో పాల్గొన్న అతిథులు, జై భీ రాజు రిటైర్డ్ ఐఏఎస్, ప్రొఫెసర్ కాసిం గ, పాశం యాదగిరి సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ బి.వెన్నెల, పుస్తక రచయిత జగదీష్ తదితరులు పాల్గొన్నారు అలాగే సాంస్కృతిక సారధి కళాకారులు మా పల్లె శంకర్ మల్లెపల్లి రాజు బంధం రాజు స్వర్ణ సంధ్య వీణ కీబోర్డ్ ఫ్రాన్సిస్ పాడ్ పర్సన్ రాజు డెవలప్ డోలక్ శివకుమార్ డప్పు సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ పై రాసిన గేయాలు ఆలపించారు ఈ కార్యక్రమం పలువురుని విశేషంగా అలరించింది.

# అడ్వకేట్ హుస్సేన్‌కు ఘన సన్మానం



**వార్తా సంధ్య కూకట్పల్లి :**
మేడ్చల్ జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడిగా నూతనంగా నియమితులైన అడ్వకేట్ హుస్సేన్ గారికి మూసాపేట్ చౌరస్తా మసీదు వద్ద ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మూసాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చున్ను పాషా, సీనియర్ నాయకులు నవాజ్ పాషా తమ మిత్ర బృందంతో కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసఫ్ పాషా, ఖాజా అర్షద్, సోను, జకీర్, అమీర్, మౌలానా,,ా. మధు, ఖ. రాములతో పాటు మూసాపేట్ డివిజన్‌కు చెందిన యూత్, సీనియర్, సేవాదళ్ నాయకులు, స్థానిక మైనార్టీ సోదరులు పాల్గొని అడ్వకేట్ హుస్సేన్‌ను అభినందించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ హుస్సేన్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, కమిటీ ఆశయ సాధనకు పూర్తి న్యాయం చేస్తూ బాధ్యతాయుతంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# మూసాపేటలో రోడ్డు విస్తరణ బండి రమేష్‌ను కలిసిన చిరు వ్యాపారులు



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**
స్థానిక మూసాపేట డివిజన్‌లోని చిత్తారమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటోందని తోపుడు బండ్ల కార్మికులు, చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తమ పరిస్థితి ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందని వారు పేర్కొన్నారు.
ఈ క్రమంలో గురువారం చిరు వ్యాపారులు, కార్మికులు టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. రోడ్డు విస్తరణ వల్ల ఉపాధి కోల్పోతున్న తమకు ప్రభుత్వం, అధికారుల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించి న్యాయం చేయాలని కోరారు. బాధితుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన బండి రమేష్.. వెంటనే ఈ అంశాన్ని సంబంధిత జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారికి తగిన ప్రత్యామ్నాయ వసతులు కల్పించేలా తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, నాయకులు బాలరాజు, చును పాషా, గోవింద గౌడ్, రమణ మరియు ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమాజ సేవలో 'ఎడుఫే--సేతు విద్యా సాధికారతల దిశగా ముందడుగు

**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**
విద్య, సాధికారత, సామాజిక సంక్షేమ రంగాల్లో సేవలు అందించడమే లక్ష్యంగా అంజలి పీచార తన స్వచ్ఛంద సేవకుల బృందంతో కలిసి 'ఎడుఫే – సేతు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సహాయం అవసరమైన వ్యక్తులు, విద్యాసంస్థలను దాతలతో అనుసంధానించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం.




డిజిటల్ విద్యకు ప్రాధాన్యం
గత కొన్నేళ్లుగా సేతు ప్రాజెక్ట్ కింద పలు శిశు మందిర్ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ సమీపంలోని దిండిగుల్ పాఠశాలకు కంప్యూటర్లు అందించగా, తాజాగా సిద్దిపేట జిల్లా చిన్నగుమ్మడవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తూ డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు ఈ సంస్థ కృషి చేస్తోంది.దివ్యాంగులకు చేయూత భారత్ వికాస్ పరిషత్ చారిటబుల్ ట్రస్ట్ (హైదరాబాద్) సహకారంతో శారీరక వైకల్యం ఉన్నవారికి కృత్రిమ అవయవాలను అందిస్తూ వారి జీవితాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. అట్లాంటా వైద్యుల ప్రశంసలు అంజలి చేపట్టిన అవుట్‌రీచ్ వీడియో సందేశాలకు అమెరికాలోని అట్లాంటా వైద్యుల నుంచి విశేష స్పందన లభించింది. పలువురు విదేశీ దాతలు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ శిశు మందిర్ కార్యదర్శి డాక్టర్ నీలిమ రావు పీచార, ప్రధానోపాధ్యాయులు ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" విజయవంతం చేయడానికి హెచ్ ఓ డి శాఖల్లో సన్నాహక సభలు

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 3.**
తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తెలంగాణ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ టీజీ ఈ జెఏసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10, 2026న నిర్వహించనున్న "చలో హైదరాబాద్ -- మహా ధర్నా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీ ఈజెఏసి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి టి జి ఈ జెఏసి హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్, కన్వీనర్ వెంకట్ గండూరి, ఫైనాన్స్ సెక్రటరీ హరికృష్ణ పంతులు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఎం.బి. కృష్ణా యాదవ్ ఫైనాన్స్ సెక్రటరీ కుర్రాడి శ్రీను ఆధ్వర్యంలో వివిధ హెచ్ ఓ డి శాఖల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ, ఆబ్కారీ శాఖ, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్, ప్రజారోగ్య వైద్య విధాన పరిషత్ తదితర శాఖల్లో ఉద్యోగులతో సన్నాహక సమావేశాలు నిర్వహించి, వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఉద్యోగులను చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్యోన్ముఖులను చేస్తూ, సెప్టెంబర్ 10న పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టి జి ఈ జెఏసి హైదరాబాద్ సిటీ చైర్మన్ శ్రీ కట్కూరి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన





డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మన డిమాండ్లు సాధించుకోవాలంటే ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గండూరి, ఎం.బి. కృష్ణా యాదవ్, ఎస్. నిరంజన్ రెడ్డి, పంతులు హరికృష్ణ, నాగిరెడ్డి, కుర్రాడి శ్రీను, రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని, సెప్టెంబర్ 10న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్మానీ రాజు, టి.ఎల్. స్వామి, వేదిక్, శ్రీధర్, ఖదీర్, కిరణ్, దాస్, హరి, క్రాంతి, ప్రభాకర్, సుజాత, అశోక్ యాదవ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అలాగే, సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన "ఉద్యోగ పోరుబాట" గీతాన్ని ఈ సందర్భంగా విడుదల చేశారు.
టీజీ ఈ జెఏసి హైదరాబాద్ సిటీ ఓ హైదరాబాద్ జిల్లా

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
vaarthasadhya@gmail.com
epaper.vaarthasadhya.com

# ప్రజా సేవకు ప్రతిరూపం -- దాసరి పీరయ్య

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)సెప్టెంబర్ 3.** :

సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వృత్తిని నిర్వర్తిస్తారు. కానీ తమ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావించే వ్యక్తులు కొందరే ఉంటారు. అలాంటి సేవా తత్వం, నిబద్ధత, నాయకత్వ లక్షణాలతో ముందుకు సాగుతున్న వ్యక్తి దాసరి పీరయ్య లాలయ్య , అక్కమ్మ కు జన్మించిన దాసరి పీరయ్య , తానేదారుపల్లి గ్రామానికి చెందినవారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఎదిగి, తన కృషి, పట్టుదల, మంచితనంతో ఉద్యోగ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.ప్రస్తుతం మిర్యాలగూడలో గ్రామ పాలనాధికారిగా విధులు నిర్వహిస్తున్న పీరయ్య , ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలను చూపించడంలో ముందుంటారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ పాలనకు మధ్య వారధిగా నిలిచే గ్రామ పరిపాలన అధికారుల బాధ్యత ఎంతో కీలకమైనది. ఆ బాధ్యతను నిజాయితీగా, నిబద్ధతతో నిర్వహించడం ఆయన ప్రత్యేకత. పీరయ్య ప్రతిభ కేవలం ఉద్యోగ పరిధికే పరిమితం కాలేదు. ఉద్యోగుల సమస్యలను అర్థం చేసుకుని, వారి హక్కులు, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తూ గ్రామ పరిపాలన అధికారుల సంఘం రాష్ట్ర నాయకులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒక



నాయకుడిగా తనకు వచ్చిన పదవిని గౌరవంగా భావించడమే కాకుండా, ఆ పదవికి ఉన్న బాధ్యతను గుర్తించి సహచర ఉద్యోగుల సమస్యలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటారు. సమస్య వచ్చినప్పుడు స్పందించడం, అవసరమైనప్పుడు అండగా నిలవడం, న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడడం ఆయన నాయకత్వంలోని ముఖ్య లక్షణాలు. ఎంత బాధ్యతాయుతమైన స్థాయిలో ఉన్నా సాధారణంగా, స్నేహగొప్పతనం. పెద్దలు, సహచరులు, యువత, సాధారణ ప్రజలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గౌరవించే స్వభావం ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చిపెట్టింది. పదవి వల్ల గౌరవం రావడం కాదు... మన ప్రవర్తన వల్ల పదవికి గౌరవం తీసుకురావాలి అనే ఆలోచనతో ముందుకు సాగుతున్న వ్యక్తిగా పీరయ్య ని చెప్పుకోవచ్చు. ప్రజా సేవలో తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం తన గళాన్ని వినిపిస్తూ, సమాజం పట్ల తన బాధ్యతను గుర్తిస్తూ ముందుకు సాగుతున్న దాసరి పీరయ్య మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుందాం. ఆయనకు తల్లిదండ్రులైన లాలయ్య అక్కమ్మ ఆశీస్సులు, ప్రజల అభిమానం, సహచర ఉద్యోగుల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిద్దాం.

ప్రజా సేవలో నిబద్ధత...
ఉద్యోగుల సంక్షేమంలో చిత్తశుద్ధి...
నాయకత్వంలో ధైర్యం...
వ్యక్తిత్వంలో నిరాడంబరత...
ఈ లక్షణాల సమాహారమే దాసరి పీరయ్య
ఇలాంటి సేవా తత్పరుడు, నిబద్ధత కలిగిన నాయకుడు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.
దాసరి పీరయ్య కి హృదయపూర్వక అభినందనలు శుభాకాంక్షలు.

# బెల్టు షాపులను నియంత్రించాలి





### తెలంగాణ అంబేద్కర్ సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా మల్లెల జయశ్రీ

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) సెప్టెంబర్ 3.** :సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్ గౌరవ అధ్యక్షులు పోతరాజు లాలయ్య గౌరవ అధ్యక్షులు జన్ను నరసయ్య మాట్లాడుతూ నాలుగు గంటల పాటు చర్చించి రాష్ట్ర కమిటీ నూతన కమిటీని వెల్మకంటి దయాకర్ గౌర అధ్యక్షులుగా పోతరాజు లాలయ్య జన్ను నరసయ్య ఎన్నుకోవడం జరిగింది ఈ రోజున పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీ ప్రకటించారు రాష్ట్ర అధ్యక్షులు వెల్మకంటి దయాకర్ గౌరవ అధ్యక్షులుగా పోతరాజు లాలయ్య జన్ను నరసయ్య గౌరవ సలహాదారుగా ఇసంపల్లి నీలయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల సదానందం రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఈసంపల్లి రమేష్ దప్పు నాగేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిట్యాల ప్రకాష్ మందాపు దీప రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోదారి భాగ్యలక్ష్మి గొర్రె తామస్ పరుమల్ల యాదగిరి తొందూరి ఎల్లయ్య సంద్ర కుమార్ జేరిపోతుల అంజయ్య ఎడ్ల కోమల రాష్ట్ర కార్యదర్శులుగా గాజుల చందర్ ఘనపురం రవీందర్ జెనిగేష్ రమేష్ మాడపాటి సౌజన్య కొమ్ముబోతు సుధారాణి కడెం సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా జన్ను వైకుంఠం గుండమాల మహేందర్ కడారి శ్రీనివాస్ బేకరీ నివార్తి ఉప్పరి సత్యం తాళ్లపల్లి జగన్మోహన్ జేరిపోతుల సదానందం లను ఎంపిక చేసినట్లు వారు తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములు గుర్తించి అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యాప్తంగా ఉచిత విద్యుత్తు ఉచిత వైద్యం సదుపాయం కల్పించాలని ప్రైవేట్ రంగాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను ధనవంతులు అక్రమంగా ఆక్రమించుకున్న భూములను గుర్తించి తిరిగి అర్హులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చెందకుండా పటిష్టమైన నివారణ నియమాలు చేపట్టాలని వారు కోరారు ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో ఆత్మీయ గౌరవ ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం వైపు నిలబడి నిరంతర ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని వారు కోరారు

# విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి: పిడిఎస్ యు

**(వార్త సంధ్య), మంచిర్యాల, సెప్టెంబర్ 03**

తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పిడిఎస్ యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు మంచిర్యాల జిల్లా మార్క్స్ భవన్ పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి. పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి చరణ్, డి.శ్రీకాంత్ మాట్లాడుతూ.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇచ్చి, పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరింది.

రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో వారి విద్య కొనసాగింపుపై తీవ్ర ప్రభావం పడుతోందని పిడిఎస్ యు పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న మొత్తాలను ఎలాంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

అదేవిధంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న టీచర్, డిఈఓ , ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరింది.

గురుకులాలు, కేజీబీవీ , ఎస్సి , ఎస్టీ , బీసీ , మైనారిటీ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక వసతులు, సరైన విద్యా




వాతావరణం కల్పించాలని డిమాండ్ చేసింది. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపులపై ప్రభుత్వం సమీక్షించి నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యు కోరింది. విద్యార్థి సంఘాలపై పెట్టిన కేసులను కూడా వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది.

**పిడిఎస్ యు ప్రధాన డిమాండ్లు:**

విద్యార్థి సంఘాలపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి.పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలి. ఖాళీగా ఉన్న టీచర్, డి ఈఓ , ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి.గురుకులాలు, కేజీబీవీ , ఎస్సి , ఎస్టీ , బీసీ , మైనారిటీ హాస్టళ్లలో మెరుగైన భోజనం, మౌలిక వసతులు కల్పించాలి.బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి.కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపులను నిబంధనల ప్రకారం సమీక్షించి చర్యలు తీసుకోవాలి.

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పిడిఎస్ యు ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలను నిర్వహిస్తామని జిల్లా కమిటీ స్పష్టం చేసింది.

విద్యార్థుల హక్కులు, సమాన విద్య కోసం జరిగే పోరాటంలో విద్యార్థులు, యువత, ప్రజాస్వామికవాదులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, సహాయ కార్యదర్శి టి.రాహులు, పట్టణ అధ్యక్షులు కే. కార్తీక్, జిల్లా నాయకులు ఏ.రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి మండలం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన తులసి రామ్ గౌడ్



**రామగిరి, (వార్త సంధ్య)**

స్వర్గీయ శ్రీపాద రావు ప్రియ శిష్యుడు తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు,మరియు శీను బాబు ల నమ్మిన బంటు కాంగ్రెస్ పార్టీ విధేయుడు సీనియర్ నాయకుడు మాజీ ఉమ్మడి కమాన్పూర్ మండలం ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరామ్ గౌడ్ ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు మరియు రామగుండం ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కన్ సింగ్ కు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ పక్షానప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేపాల్ వరద బాధితులకు కోసం లయన్స్ ఫౌండేషన్ రూ.1.89 కోట్ల విరాళం అందజేత

**-లయన్స్ సంస్థలో సభ్యులుగా పనిచేస్తున్నందుకు గర్వపడుతున్నాం**

**-లయన్ డా.శరణ్య మారుతి యాదవ్**



**రామగిరి, (వార్త సంధ్య)**

నేపాల్‌లో సంభవించిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు సహాయం అందించేందుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ద్వారా రూ.1 కోటి 89 లక్షల విరాళం అందజేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ప్రెసిడెంట్ లయన్ డా.శరణ్య మారుతి యాదవ్ అన్నారు.వరదల కారణంగా నేపాల్‌లో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో,బాధితులకు అత్యవసర సహాయం,పునరావాసం మరియు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.ప్రపంచంలో ఎక్కడ విపత్తు సంభవించినా మానవతా దృక్పథంతో స్పందిస్తూ,బాధితులకు అండగా నిలిచే లయన్స్ వంటి గొప్ప సంస్థలో సభ్యత్వం తీసుకుని,లయన్స్ క్లబ్‌లో భాగస్వాములుగా సేవా కార్యక్రమాల్లో పనిచేస్తున్నందుకు మేమంతా గర్వపడుతున్నాము.సేవ,సహాయం, మానవత్వాన్ని ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని పనిచేస్తున్న ఇలాంటి గొప్ప సంస్థలో సభ్యులుగా ఉండటం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.

విపత్తు సమయంలో బాధితులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి మానవతా బాధ్యత అని ఆమె అన్నారు.సేవే లయన్స్ సంస్థకు ప్రధాన లక్ష్యమని తెలిపారు.వారి మార్గదర్శకం తో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ కూడా భవిష్యత్తులో సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజానికి తన వంతు సహకారం అందిస్తుందని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ భాధ్యతగా మొక్కలు నాటాలి

**-పలు వార్డులలో వనమ హోత్సవ కార్యక్రమం నిర్వ హణ**



**(వార్త సంధ్య) మెట్ పల్లి సెప్టెంబర్ 3:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వనమ హోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణం లోని 3,4,14,22,24 వార్డు లలో ఘనంగా మొక్కల పం పిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వార్డు ప్రజలకు మొక్కలను పంపి ణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లా డుతూ పెరుగుతున్న కాలు ష్యాన్ని అరికట్టడానికి, భవి ష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించడానికి ప్రతి ఒక్క రూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సం రక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని ఆయన కోరా రు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిష నర్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్లు బత్తుల న రేష్, పందిరి రమేష్, గుడి కందుల అజయ్ అంగడి పు రుషోత్తం,మాసుల ప్రవీణ్ బంగారు కాళ్ళ కిషోర్, దొని కేలా శిరీష పూదరి జ్యోతి, కో ఆప్షన్ మెంబర్ గజం ల క్ష్మి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్ వార్డు ఆఫీస ర్స్,అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు, వార్డు ప్రజలు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో కృష్ణాష్టమి సందడి





**(వార్త సంధ్య)రాయికల్ సెప్టెంబర్ 03:** పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ప్రధానోపాధ్యాయులు మచ్చగంగాధర్ గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయులు మహేష్, రంజిత్, రజిత, సంజన, ఇందుజ, మంజుల, స్రవంతి, కవిత, సాయి హర్ష, దీపిక, శివాని, సౌజన్య, కళ్యాణి, మాలతి, అహల్య, గాయత్రి, గీతారాణి, ప్రవళిక, కావ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

